# డిటెక్టివ్ ఖదలు

# ఆఫ్రికా యాత్రికుడి హత్య

## ఎలెరీ క్వీన్

### గత సంచిక తరువాయి

"ఈ గదంతా మీరు క్షుణ్ణంగా పరిశీలించారు గా డాడీ?" అనడిగాడు.

"నువ్వా ప్రశ్న ఎప్పుడు అడుగుతావా అనే ఇంత సేపు ఎదురుచూస్తున్నాను" అంటూ తన పొడుం కాయ బయటికి తీశాడు ఇన్స్పెక్టర్ క్వీన్. "ఆ పొయ్యి గూళ్ళో చూడు. వెరీ ఇంట్రెస్టింగ్. అయితే అదేమిటో మాత్రం నాకింకా అర్థం కాలేదు" అన్నాడు ఘాటుగా నశ్యం పీలుస్తూ.

ఎలెరీ పొయ్యి గూటివైపు గెంతాడు.

మిగతావాళ్ళు అతని చుట్టూ చేరారు.

పొయ్యి గూటిలో చిన్న బూడిదరాశి ఒకటి పడుంది. కట్టెల వల్లగానీ, బొగ్గు వల్లగానీ, పేపరు కాల్చడం వల్ల గానీ వచ్చిన బూడిద కాదది.

ఎలెరీ ఆ బూడిదరాశిని ఓసారి అటూ ఇటూ కెలికి చూపి వున్నట్టుండి ఊపిరి బిగపట్టాడు.

ఆ బూడిద రాశిలోంచి పది వస్తువులు బయట పడ్డాయి.

ఎనిమిది ముత్యపు గుండీలు.

రెండు ఏవో లోహపు ముక్కలు.

లోహపు ముక్కల్లో ఒకటి త్రిభుజాకారంలో వుంది. రెండోది ఏదో కొక్కెంలా కనబడుతోంది.

ముత్యపు గుండీల్లో రెండు మిగతా వాటి కంటే సైజులో కొంచెం పెద్దవి. ముత్యాలకు దారప్పోగంత సన్నని రంధ్రాలు పొడిచి వున్నాయి.

ఆ పది వస్తువులూ వల్లగా కాలిపోయాయి.

"ఈ పొయ్యి గూడు శుభ్రం చేయడం చివరిసారిగా ఎప్పుడు జరిగింది డాడీ?" అడిగాడు ఎలెరీ.

ఉదయం ఏడింటికి ఈ గది ఖాళీ అయ్యింది. పనిమనిషి అగథా రాబిన్స్ అప్పుడే ఈ పొయ్యి గూడు శుభ్రం చేసింది. ఆ తర్వాత స్పార్గో ఈ గదిలో దిగాడు" చెప్పాడు ఇన్స్పెక్టర్ క్వీన్.

ఎలెరీ బూడిదలోంచి బయటపడ్డ వస్తువుల్ని టేబుల్ మీద పెట్టి మంచం వైపు నడిచాడు.

మంచం మీది బ్యాగ్ తెరిచే ఉంది. అందులోని దుస్తులన్నీ అస్తవ్యస్తంగా పడున్నాయి. మూడు నెక్టైలు, పరిశుభ్రంగా వున్న రెండు తెల్లని షర్టులు, సాక్స్, అండర్ వేర్, హేండ్ కర్చీఫ్స్— ఇవీ అందులో వున్న దుస్తులు. వాటి మీదున్న లేబిళ్ళన్నింటి మీదా ఒకే షాపు పేరుంది—

"జాన్సన్స్"
జోహాన్స్ బర్గ్,
సౌతాఫ్రికా.

ఎలెరీ అక్కడ్నించి అలమారా దగ్గరికి నడిచి దాన్ని తెరిచి చూశాడు. అందులో రెండు ట్వీడ్ సూట్లూ, ఓ బ్రౌన్ కలర్ టాప్‌కోటూ, ఓ ఫెల్టు హేటూ వున్నాయి. ఎలెరీ సంతృప్తిగా తలాడించి అలమారా మూసేశాడు.

"అంతా చూశారుగా?" అడిగాడు తన శిష్య బృందాన్ని.

క్రేన్, బరోస్ సందేహాస్పదంగానే బుర్రూపారు.

ఎలెరీ ఆమె ధోరణికి విసుక్కుంటూ బీరువా దగ్గరికి నడిచాడు.

"అబ్బాయ్, అందులో ఏం లేదు. ఇక మిగిలింది బాత్‌రూం ఒక్కటే" అన్నాడు ఇన్స్పెక్టర్ క్వీన్.

మిస్ ఇక్త్రార్వే సరిగ్గా ఆ మాటకోసమే ఎదురు చూస్తున్నదానిలా ఒక్కసారిగా బాత్‌రూం వైపు పరిగెత్తింది. బాత్‌రూం పరిశీలించడానికి ఆమె చాలా ఆత్రంగా ఉంది. క్రేన్, బరోస్ గబగబా ఆమెని అనుసరించారు.

ఎలెరీ వాళ్ళని తనకంటే ముందుగా బాత్‌రూం పరిశీలించనిచ్చాడు.

వాష్ బేసిన్ మీద చాలా వస్తువులే వున్నాయి. తెరిచిపెట్టివున్న ఓ టాయిలెట్ కిట్, ఇంకా శుభ్రం చేయని ఒక రేజర్, తడిగా వున్న ఓ షేవింగ్ బ్రష్, షేవింగ్ క్రీమ్ ట్యూబొకటీ, టూత్ పేస్టు ట్యూబొకటీ, చిన్న టాల్కం పౌడరు డబ్బా ఒకటీ, షేవింగ్ బ్రష్ కంటైనరు ఒకటి వున్నాయి. షేవింగ్ బ్రష్ కంటైనర్ మూత తెరిచి ఉంది. దాని క్యాప్ టాయిలెట్ కిట్ మీద పడుంది.

మిస్ ఇక్త్రార్వే ఆ వస్తువులన్నింటినీ చకచకా పరిశీలించి చూడసాగింది.


"ఇక్కడ ఆసక్తికరమైన వస్తువు ఒక్కటీ వున్నట్టు లేదు. ఏమంటావు వాల్టర్?" అన్నాడు బరోస్.

వాల్టర్ క్రేన్ అవునన్నట్టు తలూపి, "హత్య జరగడానికి ముందు హతుడిక్కడ గడ్డం గీసుకున్నాడన్న విషయం తప్ప మరింకేం తెలీడం లేదు" అన్నాడు.

"మీరిద్దరూ గుడ్డిమొహాలు. సరిగ్గా చూస్తే తెలుస్తుంది" అంది మిస్ ఇక్త్రార్వే.

వాళ్ళు ముగ్గురూ మళ్ళీ బెడ్‌రూంలోకి నడిచారు. ఎలెరీ మాత్రం బాత్‌రూంలోనే ఆగిపోయాడు. బాత్‌రూంలో మైలబుట్ట ఒకటుంది. దాని మూత తీసి చూశాడు. మైలబుట్ట ఖాళీగా ఉంది.

తర్వాత అతను షేవింగ్ కంటైనర్ మూత చేతిలోకి తీసుకున్నాడు. ఆ మూత రెండు భాగాలుగా వుంది. లోపలి భాగం సులభంగానే విడిపోయి చేతిలోకొచ్చింది. ఎలెరీ నవ్వుకుంటూ ఆ మూత



దాదా హయాత్

అక్కడ పడేసి తనుకూడా పడగ్గదిలోకి నడిచాడు.

మిస్ ఇక్తార్వేకి అసలా ప్రశ్నే వినిపించినట్టు లేదు.

"మిస్ ఇక్తార్వే" పిలిచాడు ఎలెరీ.

"యస్సర్" ఆమె ఏదో స్వప్నంలోంచి తేరుకుంటున్నదానిలా చూసి కళ్ళు గుండ్రంగా తిప్పుతూ అందంగా నవ్వింది.

అప్పటికి హోటలు మేనేజరు విలియమ్స్ కూడా అక్కడికొచ్చాడు.

ఇన్స్పెక్టర్ క్వీన్‌తో గట్టిగా మాట్లాడుతున్నాడతను.

"ఇలా ఎంతసేపు మమ్మల్ని బందీలుగా వుంచాతారు ఇన్స్పెక్టర్' మా హోటల్లో బసచేసిన వాళ్ళు ఇప్పటికే గొడవ చేస్తున్నారు. కాసేపాగితే నైట్ షిఫ్ట్ జరగాలి. నేనూ ఇంటికి వెళ్ళాలి. ఈ రాత్రంతా మమ్మల్ని ఇక్కడ వుంచేసేట్టున్నారే!" అంటున్నాడు.

ఇన్స్పెక్టర్ క్వీన్ "హుష్" అనుకుంటూ కొడుకువైపు ప్రశ్నార్థకంగా చూశాడు.

"పాపం వీళ్ళందర్నీ ఇంకా అట్టే పెట్టడం అనవసరం డాడీ. మేము చూడాల్సిందంతా చూశాం. ఏమంటారు స్టూడెంట్స్?" అన్నాడు ఎలెరీ.

"నాకో అడ్రసు కావాలి" గబగబా అన్నాడు బరోస్.

"నాక్కూడా" అంది మిస్ ఇక్తార్వే.

"నేనూ ఓ విషయం తెలుసుకోవాలి. అయితే దానికోసం బయటికి వెళ్ళక్కర్లేదు. ఇక్కడే ఈ హోటల్లోనే తెలుసుకుంటాము" అన్నాడు క్రేన్.

ఎలెరీ చిన్నగా నవ్వాడు.

"సార్జెంటు వెలీ గ్రౌండ్ ఫ్లోర్లో వుంటాడు. మీకేం కావాలన్నా ఆయన్నడగండి" అన్నాడు.

ముగ్గురూ తలాడించారు.

"ఇక నేను చెప్పేది జాగ్రత్తగా వినండి. మీరు ముగ్గురూ ఒక్కో థియరీ ఆలోచించి పెట్టుకున్నారని నాకు తెలుస్తూనే ఉంది. ఇంకా మీరేమైనా తెలుసుకో దల్చుకుంటే మీకు రెండుగంటలు టైమిస్తున్నాను. ఈలోగా మీరు చేయాల్సిన పరిశోధనలు పూర్తిచేసి ఆరున్నరకి నా అపార్ట్‌మెంట్లో కలుసుకోండి. విష్ యూ బెస్టాఫ్ లక్" అన్నాడు ఎలెరీ.

ముగ్గురూ కూడబలుక్కుని గబగబా బయటకి పరిగెత్తారు.

వాళ్ళు వెళ్ళిపోయాక ఎలెరీ ఇన్స్పెక్టర్ క్వీన్ వైపు తిరిగాడు.

"డాడీ, మీతో నేను కొంచెం మాట్లాడాలి" అన్నాడు.

అతని గొంతు పూర్తిగా మారిపోయింది.

ఆ సాయంత్రం ఆరున్నర గంటలకల్లా ఎలెరీ క్వీన్ తన అపార్ట్‌మెంట్లో డైనింగ్ టేబుల్ ముందు కూర్చొని వున్నాడు. అతని ముగ్గురు శిష్యులు కూడా అతని ఎదురుగానే కూర్చున్నారు.

తన శిష్యబృందం కోసం ఎలెరీ ఏర్పాటు చేసిన అల్పాహార విందు గబగబా అయిందనిపించేసి కాఫీ కప్పులు పట్టుక్కూర్చున్నారు వాళ్ళు ముగ్గురూ.

ఎలెరీ తమకిచ్చిన ఆ కాస్త వ్యవధిలోనే మిస్ ఇక్తార్వే తన డ్రెస్ మార్చుకొచ్చేసింది. ఆమె సౌందర్యానికి తగ్గట్టుగా వుందా డ్రెస్సు.

"ఇక క్లాసు ప్రారంభిద్దామా?" నవ్వుతూ అన్నాడు ఎలెరీ.

ఆ ముగ్గురి మొహాలు ఒకేసారి ప్రకాశించాయి.

పెదాలు తడుపుకుంటూ గబగబా తలాడించారు.

"మీకిచ్చిన ఈ రెండు గంటల వ్యవధిలో మీరు పరిశోధన పూర్తి చేసి వుంటారనుకుంటాను. ఈ రెండు గంటల్లో మీరేదైనా కనుక్కొని వుంటే ఆ క్రెడిట్ నాది కాదు. ఎందుకంటే ఇంతవరకూ మీకు నేను నేర్పిందంటూ ఏమీలేదు. అయితే ఇప్పుడు మన సంభాషణ ముగిసే సమయానికి మీలో ఎంత సరుకుందో తేలిపోతుంది. ఏ మాత్రం తెలివైన స్టూడెంట్స్‌ని నేను ఎన్నుకున్నానో నాకు తెలిసిపోతుంది. ఏమంటారు?" అన్నాడు ఎలెరీ.

"యస్సార్" అంది మిస్ ఇక్తార్వే.

"జాన్, నీ థియరీ ఏమిటి?" అడిగాడు ఎలెరీ.

జాన్ బరోస్ నెమ్మదిగా అన్నాడు—

"నా దగ్గరున్నది కేవలం థియరీ మాత్రమే కాదు సర్. మొత్తం ఈ కేసుకు పరిష్కారమే నా దగ్గరుంది."

"దట్స్ వెరీగుడ్. సిగ్గు పడొద్దు. నువ్వు తేల్చిన పరిష్కారమేమిటో చెప్పు" అన్నాడు ఎలెరీ.

బరోస్ గుండెనిండా వూపిరి పీల్చుకున్నాడు.

"నా పరిష్కారానికి ఉపకరించిన క్లూ హతుడి రిస్టు వాచీ" అన్నాడతను.

క్రేన్, మిస్ ఇక్తార్వే ఇద్దరూ ఒకేసారి ఉలిక్కిపడ్డారు.

ఎలెరీ సిగరెట్టు పొగవదుల్తూ ప్రోత్సాహపూరితంగా అన్నాడు—

"గో ఆన్"

"వాచీ తోలు పట్టాకున్న రెండో రంధ్రం దగ్గర గీత పడ్డది. క్లిప్పుముల్లు ఆ రంధ్రానికి పెట్టబట్టే అలాంటి గీత పడ్డదనుకోవచ్చు. అయితే, తోలు పట్టాకున్న మూడో రంధ్రం దగ్గర కూడా అలాంటి గీతే పడ్డది. ఇంకా చెప్పాలంటే అంతకంటే లోతుగానే పడ్డది. దాన్ని బట్టి ఏం తెలుస్తోంది?"

"ఏం తెలుస్తోంది?" అన్నాడు ఎలెరీ.

"స్పార్గో మణికట్టు కంటే సన్నని మణికట్టున్న వారెవరో అలవాటుగా ఆ వాచీ కట్టుకుంటూ వుండి వుండాలి. మరో విధంగా చెప్పాలంటే ఆ రిస్టు వాచీ హతుడు స్పార్గోది కాదు."

"బ్రేవో" అన్నాడు ఎలెరీ.

"హతుడి చేతికి మరొకరి వాచీ ఎందుకుంది? దానికి మంచి కారణం చెప్పొచ్చు. డాక్టరు చెప్పిందాని ప్రకారం స్పార్గో పదకొండు— పదకొండున్నర గంటల మధ్య మరణించాడు. అయినా ఆ చేతి గడియారం మాత్రం 10—20 దగ్గర ఆగిపోయింది. స్పార్గో చేతికి గడియారం లేకపోవడం చూసి హంతకురాలే తన రిస్టు వాచీ తీసి నేలకేసి కొట్టింది. వాచీ ఆగిపోయాక 10—20కి టైం సెట్ చేసి అప్పటికే మరణించిన స్పార్గో చేతికి కట్టింది. 10—20కి తనకు ఎలిబీ సృష్టించుకోవడానికే అలా చేసింది."

"హంతకురాలు అంటున్నావ్. ఆ వాచీ మగాళ్ళది" వెటకారంగా అంది మిస్ ఇక్తార్వే.

బరోస్ నవ్వాడు.

"ఏం, ఆడవాళ్ళు మగాళ్ళవాచీ కట్టుకోగూడదా? ఇక ఆ వాచీ ఎవరిదనే విషయానికొద్దాం. అది చెప్పడం చాలా సులభం. ఆ వాచీ బ్యాక్ కేసు లోపల ఎవరో ఓ పేపరు లాంటిది చింపేసిన దాఖలాలున్నాయి. అదేమై వుంటుంది?"

"వాచీ లోపల తమ ఫోటోగ్రాఫు అంటించుకునే అలవాటు కొందర్లో వుండడం నేను చూశాను. అది ఫోటోగ్రాఫే అయితే ఎవరైనా దాన్నెందుకు చించు

## పూజాభట్ వ్యవహారం



పూజాభట్‌కి మిడిల్ క్లాసు వ్యవహారాలంటే అసలుఇష్టముండదట. హైక్లాస్‌గా తన స్నేహితులు, బంధువులతో వ్యవహరిస్తోందట.

అదెలా అంటే తనను కలిసేందుకు వచ్చిన రాహుల్ రాయ్, దీపక్, విక్రమ్‌లతో రాసుకుంటూ మాట్లాడుతుందట. కౌగిలించుకోవడం, ముద్దులు పెట్టుకోవడం, ముద్దుముద్దుగా మాట్లాడడం చేస్తోందట!

పాపం! పూజాభట్ బోయ్ ఫ్రెండ్ కమల్ మాత్రం అమాయకంగా చూస్తూ వుంటాడట!

తారు? అది హంతకురాలి ఫోటో అయ్యుండాలి.

"మీరు నాకిచ్చిన రెండు గంటల వ్యవధిలో నేనా క్లూ పట్టుకు బయల్దేరాను. నేను హంతకురాలిగా అనుమానిస్తున్న మనిషి అడ్రసు కనుక్కొని ఆవిడ ఇంటికి వెళ్ళాను. నేను పత్రికా విలేఖరనని చెప్పి ఎలాగో ఆవిడ ఫోటో ఆల్బం తెప్పించి చూడగలిగాను. అందులో మధ్యలోకి గుండ్రంగా కత్తిరించిన ఫోటో ఒకటి కనిపించింది. ఆ కత్తిరించిన భాగంలో ఒక స్త్రీ ఒక పురుషుడి మొహాలుండాలని అర్థమైంది. దాంతో నా పరిశోధన పూర్తయ్యింది" అన్నాడు.

"అద్భుతంగా వుంది. మరి, హంతకురాలెవరంటావ్?" అన్నాడు ఎలెరీ.

"ఇంకెవరు? స్పార్గో భార్య. స్పార్గో తనని వదిలేసినందుకు అతన్ని హత్య చేసి కసి తీర్చుకుంది."

మిస్ ఇక్త్రార్పే ముక్కు పుటాలెగరేసింది.

క్రేన్ తల అడ్డం కొట్టేశాడు.

"వెల్, వీళ్ళిద్దరికీ నీ రీజనింగు నచ్చినట్టులేదు. ఏది ఏమైనా నీ విశ్లేషణ మాత్రం చాలా బావుంది. ఇక వాల్టర్ వంతు. వాల్టర్, నువ్వేం చెప్పదల్చుకున్నావ్?" అన్నాడు ఎలెరీ.

వాల్టర్ క్రేన్ భుజాలెగరేశాడు.

"హంతకురాలు తనకు ఎలిబీ సృష్టించుకోవడానికి ఆ వాచీలో టైం 10—20కి సెట్ చేసిందని జానీ చెప్పిన మాట నేనూ ఒప్పుకుంటాను. ఆ వాచీ స్పార్గోది కాదనికూడా అంగీకరిస్తాను. అయితే హంతకురాలు స్పార్గో భార్య అంటే మాత్రం ఒప్పుకోను. హత్య చేసిందెవరో కనుక్కోవడానికి నేనూ ఆ వాచీనే క్లూగా తీసుకున్నాను. అయితే నా పద్ధతి పూర్తిగా వేరు" అంటూ వాచీ బయటికి తీశాడు.


"ఇటు చూడండి" పగిలిన వాచీ అద్దం మీద తట్టి చూపిస్తూ అన్నాడు. "మీకో విషయం తెలుసా? వాచీలు మనుషుల్లాగే వూపిరి పీల్చుకుంటాయి. ఎలాగో చెబుతాను. చేతికి కట్టుకున్నప్పుడు శరీర ఉష్ణోగ్రత ప్రభావంతో వాచీ లోపలి గాలి వ్యాకోచించి అద్దాని కుండే చిన్న చిన్న పగుళ్ళలోంచి బయటికి వెళ్ళిపోతుంది. చేతిమంచి విప్పేశాక వాచీ చల్లబడి బయటి గాలి లోనికి పీల్చుకుంటుంది. దాంతోపాటే గాల్లో కలిసివుండే ధూళికూడా లోపలికి చేరుకుంటుంది."

"నేను సైన్సు చదువుకోక పోవడం తప్పయిపోయింది. నీ వల్ల కొత్త సంగతి తెలుసుకోగలుగుతున్నాను వాల్టర్. కానివ్వు" అన్నాడు ఎలెరీ.

వాల్టర్ క్రేన్ విజయగర్వంతో చూశాడు.

"ఇంకా వివరంగా చెప్పాలంటే బేకరీలో పనిచేసే వ్యక్తి చేతి గడియారంలో మైదాపిండి చేరుకుంటుంది. అలాగే ఇటుకల బట్టీలో పనిచేసే వాడి రిస్టు వాచీలో ఎర్రమట్టి చేరుకుంటుంది. ఈ వాచీలో నేను కనిపెట్టిందేమిటో తెలుసా సార్? ఆడవాళ్ళు పూసుకునే ఫేస్ పౌడర్" అన్నాడు..

మిస్ ఇక్త్రార్పే కనుబొమలు ముడివేసింది.



ఇజీ

"బస్సులో రద్దీ తగ్గాలంటే ఏం చేయాలి" ఇంటర్వ్యూలో అడిగాడు.

"నాలుగు డోర్స్ పెడితే సరి. ఎక్కేవారికి, దిగేవారికి ఇజీగా ఉంటుంది"

— యం. లక్ష్మీనారాయణ.

గంభీరమైన కంఠస్వరంతో క్రేన్ ఇంకా చెప్పుకుంటూ వెళ్ళాడు.

"ఈ వాచీలో నేను కనుక్కున్న పౌడర్ని, లాబొరేటరీలో పరీక్ష చేశాను. ఇది చాలా ప్రత్యేకంగా తయారు చేసిన పౌడరు. కేవలం నల్లగా వుండేవారు మాత్రమే దీన్ని వాడతారు. పని మనిషి అగథా రాబిన్స్ నల్లగా వుంటుంది. ఆఫ్రికా నుంచి వచ్చింది. నేనామెను ప్రశ్నించాను. ఆమె పెట్టెకూడా పరీక్షించాను. అందులో ఇలాంటి పౌడరే దొరికింది. నన్నడిగితే స్పార్గోని హత్య చేసిన మనిషి ఆమేనంటాను. శవాన్ని మొదట చూశానని చెప్పిన మనిషి ఆమేనన్న విషయం మీకు గుర్తుండే వుంటుంది."

ఎలెరీ సన్నగా ఈల వేశాడు.

"గుడ్ వర్క్ వాల్టర్. చాలా బావుంది. అఫ్ కోర్స్, నువ్వు చెప్పిందాన్ని బట్టి ఆలోచిస్తే ఆమె ఈ వాచీ తనది కాదంటుంది. దానివల్ల నాకు సంబంధించినంతమటుకు ఒక విషయం తేలిపోయింది.

మిస్ ఇక్త్రార్పే కళ్ళు జ్వాలాయమానంగా ప్రకాశిస్తున్నాయి. ఆమె బుగ్గలు ఆపిల్ పండ్లలా ఎరుపెక్కాయి.

"సింపుల్. హత్యకు గురి కావడానికి ముందు స్పార్గో షికాగోనుంచి తిరిగొచ్చి కేవలం రెండు గంటలే గడిచాయి. అతను షికాగోలో పదిరోజులున్నాడు. అంటే ఆ పదిరోజులూ అతను షికాగో టైం ప్రకారం గడిపాడు. న్యూయార్క్ టైం కంటే షికాగో టైం ఒక్క గంట ముందుంటుంది. కాబట్టి అతని వాచీలో ముళ్ళనెవరూ వెనక్కి తిప్పలేదు. హత్య జరిగే సమయానికి స్పార్గో వాచీ షికాగో టైం చూపిస్తోంది" అన్నాడు.

ఆ మాట వినగానే క్రేన్ గొంతులో ఏదో అడ్డు పడ్డట్టు సన్నగా గొణిగాడు. బరోన్ మొహం ఎర్రబడింది.

ఎలెరీ వాళ్ళిద్దరి వంకా విచారంగా చూశాడు.

"అయాం సారీ బోయ్స్. ఈ విషయంలో మార్కులన్నీ మిస్ ఇక్త్రార్పే కొట్టేసింది. ఆమె చెప్పిందే కరెక్ట్. ఇంకా?" అన్నాడు ఆమె వైపు తిరుగుతూ.

"హత్య చేసిందెవరో నాకు తెలుసు. స్పార్గో భార్య కాదు. పని మనిషి అగాథా రాబిన్స్ కాదు. మరొకరు. ఎవరో చెప్పడం చాలా సులభం. స్పార్గో మొహం మీద పౌడరు స్మూత్‌గా రాసి వుండడం మనందరం చూశాం. హత్యాస్థలంలో మనం చూసిందాన్ని బట్టి హత్య జరగటానికి కొద్ది సేపటి ముందే స్పార్గో షేవింగ్ చేసుకున్నాడని తెలుస్తోంది. షేవింగ్ పూర్తయ్యాక ఒక మగాడు మొహానికి పౌడరు ఏ విధంగా పూసుకుంటాడు? మీరు చెప్పండి సార్. మీరెలా పౌడరు పూసుకుంటారు?"

ఆ ప్రశ్నతో ఎలెరీ బిత్తరపోయినట్టు చూశాడు.

"ఎలా పూసుకుంటాము?— వేళ్ళతో" అన్నాడు.

మిగతా ఇద్దరూ తలాడించారు.

"ఎగ్జాక్ట్. నేను అన్ని విషయాలూ చాలా జాగ్రత్తగా పరిశీలిస్తాను. షేవింగ్ చేసుకున్నాక మా నాన్న ఎలా పౌడరు పూసుకుంటాడో ఎన్నోసార్లు గమనించాను. పౌడరు పూసుకోవడానికి తగినంత సహనం మగాళ్ళలో వుండదు. చెంపల మీద ఇంకా తేమ మిగిలి వుండగానే తొందరపడి పోతూ వేళ్ళతో గబగబా పౌడరు పట్టిస్తారు. దాంతో అక్కడక్కడా తెల్లని చారలు ఏర్పడతాయి. ఒక చోట అంటినట్టు పౌడరు మరో చోట అంటదు. కానీ, నా మొహం చూడండి."

వాళ్ళంతా ఆమె మొహం వంక పరీక్షగా చూశారు.

"నా మొహం మీద ఎక్కడ అలాంటి చారికలు కనిపించడం లేదు. అవునా? కనిపించవు. ఎందుకో తెలుసా? నేను పౌడరు వేళ్ళతో రాసుకోను. నేను ఆడపిల్లని. ఆడపిల్లలు పౌడరు వేళ్ళతో రాసుకోరు. పౌడరు పఫ్ ఉపయోగిస్తారు. స్పార్గో గదిలో ఎక్కడా పౌడరు పఫ్ లేదు. అయినా అతని మొహానికి స్మూత్‌గా పౌడరు రాసుంది. అంటే, దానర్థం ఏమిటి?" అందామె.

ఎలెరీ నవ్వాడు.

"అంటే నువ్వే చెప్పేది స్పార్గో షేవింగ్ చేసుకుంటూ వుండగా ఒక ఆడపిల్ల అతన్ని చూస్తూ నిలబడిందనీ, అతను షేవింగ్ చేసుకోవడం పూర్తయ్యాక ప్రేమగా తన పఫ్‌తో అతని మొహానికి పౌడర దద్దిందనీ— అంతేగా? ఆ పౌడరద్దిన చేత్తోనే రాళ్ళు కొట్టే ఇనపసుత్తితో అతని బుర్ర బద్దలు కొట్టేసిందంటావ్!" అన్నాడు.

"అవునంతే. అయినా మీరు చెప్పిన పద్ధతిలో నేనాలోచించడం లేదు. సైకాలజీ ప్రకారం ఆలోచించి చూడండి. భార్య అయితే అలా ఎప్పటికీ చెయ్యదు. కానీ ప్రియురాలు చేస్తుంది. నేను చెప్పేదేమిటంటే, స్పార్గో ప్రియురాలు జేన్ బెరిల్ ఆ పని చేసింది. ఓ గంట క్రితం ఆమెను నేను కలుసుకున్నాను. స్పార్గో మొహానికి పౌడరు తను పట్టించలేదంటుంది.

(మిగతాది వచ్చేవారం)

# డిటెక్టివ్ కథలు

# ఆఫ్రికా యాత్రికుడి హత్య

## ఎలెరీ క్వీన్

గత సంచిక తరువాయి

ఆసలు హంతకురాలు ఆమే అనడంలో ఎలాంటి సందేహం లేదు'' అంది మిస్ ఇక్తార్సే.

ఎలెరీ నిట్టూర్పుతో లేచి నిలబడి తన చేతిలోని సిగరెట్టు చలి మంటలోకి విసిరేశాడు.

అందిరి కళ్ళూ అతని మీదే వున్నాయి.

''మిస్ ఇక్తార్సే, ప్రియురాళ్ళ గురించి నీకున్న పరిజ్ఞానానికి అభినందిస్తున్నాను'' అన్నాడతను.

ఆమె రోషంగా ఏదో అనబోయింది.

అయితే అతనామెని మాట్లాడనివ్వలేదు.

''ముందుగా నేనో విషయం చెప్పదల్చుకున్నాను. మీరు ముగ్గురూ అద్భుతమైన తెలివి తేటలు ప్రదర్శించారు. కేసును పరిశోధించడంలో చాలా చురుగ్గా వున్నారు. అందుకు నేనెంత సంతోషిస్తున్నానో మాటల్లో చెప్పలేను. మీ ముగ్గుర్నీ నేనభినందిస్తున్నాను'' అన్నాడు.

''కానీ, సర్. మా ముగ్గుర్లో ఎవరు కరెక్టు? ముగ్గురం మూడు విధాలుగా కేసుకు పరిష్కారం చూపించాం,'' అన్నాడు బరోస్.

''ఇక్కడ ఎవరు కరెక్టుగా చెప్పగలిగారనేది కాదు ముఖ్యం. ఎవరు ఎంత బాగా కేసు పరిశోధించారనేది ముఖ్యం. మీరు ముగ్గురూ ఈ కేసులో బాగా పని చేశారు'' అన్నాడు ఎలెరీ.

''కానీ...''

''ఆ పాయింటుకే వస్తున్నాను. పరిశోధనా ఫలితం దగ్గరికొచ్చేసరికి మీముగ్గుర్లో ఎవరూ కరెక్టుగా చెప్పలేదనడానికి నేను చాలా విచారిస్తున్నాను.''

మిస్ ఇక్తార్సే రోషంతో పిడికిళ్ళు బిగించింది.

''మీరలా అంటారని నాకు తెలుసు. మా విషయంలో చాలా అన్యాయంగా ప్రవర్తిస్తున్నారు. నేను చెప్పిందే రైటని నేనంటాను'' అరిదామె.

''అదీ ఆడవాళ్ళ సైకాలజీ'' నవ్వాడు ఎలెరీ. ''మీరంతా నేను చెప్పేది జాగ్రత్తగా వినండి''

వెంటనే అక్కడ నిశ్శబ్దం అలుముకుంది.

ఎలెరీ చెప్పనారంభించాడు—

''మీరు ముగ్గురూ ఎక్కడ పొరపాటు చేశారంటే మీలో ఒక్కొక్కరూ ఒక్కొక్క కోణం మంచి మాత్రమే కేసుని పరిశీలించారు. ఒక్కొక్క క్లూ మాత్రమే ఎంచుకున్నారు. ఒక్క సరళి ప్రకారమే ఆలోచించారు. మిగతా విషయాలన్నీ నిర్లక్ష్యం చేశారు.

''జాన్, కేవలం ఆల్బంలోని ఒక ఫోటో మధ్యలోకి వృత్తాకారంలో కత్తిరించి వుండడం వల్ల నువ్వు స్పార్గో భార్యే హంతకురాలనే నిర్ణయానికొచ్చావ్. అంతేతప్ప అది కాకతాళీయం ఎందుకై వుండకూడదని ఆలోచించలేక పోయావు.

''వాల్టర్, ఆ వాచీ పని మనిషి అగాథా రాబిన్స్దై వుండాలని సంతృప్తికరంగా నువ్వు ఎస్టాబ్లిష్ చేయగలిగినప్పుడే అసలు నిజానికి చాలా దగ్గర్లోకొచ్చావు. అయితే ఒక విషయం ఆలోచించలేకపోయావు. షికాగో వెళ్ళడానికి ముందు స్పార్గో ఆ హోటల్లో అదే ఫ్లోర్లో బస చేశాడు. అప్పుడు ఏదో కారణం చేత అగాథా రాబిన్స్ తన రిస్టు వాచీ అతని గదిలో పడేసి వుంటే? అతను తనతో పాటు ఆ వాచీని షికాగో తీసుకెళ్ళి వుంటే? బహుశా జరిగింది అదే అయ్యుండాలి. అయితే, ఆ వాచీ స్వంతదారు అగాథా రాబిన్స్ అయినంత మాత్రం చేత ఆమే హంతకురాలై పోదు.

''మిస్ ఇక్తార్సే. ఆ వాచీ 10–20 ఎందుకు చూపిస్తోందనే విషయంలో నువ్వు కరెక్టుగా సమాధానం చెప్పగలిగావు. అయితే ఒక్క ముఖ్యమైన విషయాన్ని మాత్రం విస్మరించావు. నువ్వు చూపించిన పరిష్కారమంతా ఒకే అంశం మీద ఆధారపడింది— స్పార్గో గదిలో పౌడరు పఫ్ వున్నదా లేదా అనే అంశం మీద. నీ ఆలోచనా విధానానికి సరిపోయేట్టుగా మాత్రమే తొందరపాటుతో వెతికి ఆ గదిలో పౌడరు పఫ్ లేదనే నిర్ణయానికొచ్చావు. కానీ, ఆ గదిలో పౌడర్ పఫ్ సలక్షణంగా వుంది. షేవింగ్ బ్రష్ కంటైనరు మూతలోపలే ఒక పౌడర్ పఫ్ కూడా అమర్చి వుండడం నువ్వు గమనించలేకపోయావు. టాయిలెట్ కిట్స్ తయారు చేసే కంపెనీ వాళ్ళు మగాళ్ళ కోసం ప్రత్యేకంగా పౌడరు పఫ్ ఏర్పాటు చేసిన పద్ధతి అది.''


మిస్ ఇక్తార్సే మాట్లాడలేదు. లోలోపలే కుంచించుకుపోయింది.

''ఇక కేసు పరిష్కారానికొద్దాం. మీరు ముగ్గురూ విచిత్రంగా ఒక స్త్రీనే హంతకురాలుగా భావించారు. అయితే హత్యాస్థలాన్ని జాగ్రత్తగా పరిశీలించిన మీదట హత్య చేసిన వ్యక్తి మగాడై వుండాలని నాకు తట్టింది'' చెప్పాడతను.

''మగాడా!'' ముగ్గురూ ముక్తకంఠంతో అరిచారు.

''అవును. ఆ బూడిద రాశిలో దొరికిన గుండీలూ, మెటల్ క్లిప్స్ గురించి మీరు మర్చిపోతున్నారు''నవ్వాడతను.


''మీరు ముందుగానే ఆలోచించి పెట్టుకున్న థియరీలో వాటికి స్థానం లేదు కాబట్టి వాటి గురించి మీరాలోచించలేదు. కానీ, ఇది హత్యకేసు. అన్ని ఆధారాలూ పరిష్కారంలోకి ఇమడాలి. సరే, మిమ్మల్ని



దాదా హయాత్

## ఖన్నా కూతురు గతేమిటి?

రాజేష్‌ఖన్నా కూతురు ఇంకా సినిమాల్లో నటించనేలేదు. కాని రాజేష్‌ఖన్నా మాత్రం తన కూతురు రాజకీయాల్లోకి రావాలని ఆశప డుతున్నాడు. డింపుల్ కపాడియా ఆశ ఏమిటంటే తన కూతురు 'సమాజసేవిక'గా మారాలట! ఇద్దరు వ్యతిరేక ధోరణిల్లో ఆలోచిస్తున్నారు. పాపం ఆ పిట్టితల్లి గతేమిటో.



మందలించింది చాలు. నెక్స్ టైం మీరింతకంటే బాగా ఆలోచిస్తారు'' అన్నాడు.

ముగ్గురూ సిగ్గుతో ఒక్క క్షణం కళ్ళు దించుకున్నారు.

''ఎనిమిది ముత్యాల గుండీలు. వాటిలో రెండు మిగతా వాటికంటే సైజులో పెద్దవి. అవి దొరికిన బూడిదరాశి కట్టెల వల్లగానీ, బొగ్గు వల్లగానీ, పేపరు కాల్చడం వల్లగాని ఏర్పడ్డది కాదు. ఆ బూడిదా, ఆ గుండీలూ కేవలం ఒకే వస్తువు నుంచి లభ్యమవుతాయి— ఒక మగాడి షర్టు నుంచి ఆరు గుండీలు షర్టు ముందరి భాగంలోవి. రెండు పెద్ద గుండీలు కఫ్ లింక్స్‌లోవి. ఎవరో షర్టుని కాల్చారు. షర్టుతో పాటు గుండీలు పూర్తిగా కాలిపోవన్న విషయం మర్చిపోయారు.

''ఇక మిగిలినవి మెటల్ క్లిప్స్. ఆ క్లిప్స్ ఒకే ఒక విషయాన్ని సూచిస్తున్నాయి. మెడకు బౌ— టై అదే పనిగా కట్టుకోనవసరం లేకుండా రెడీమెడ్‌గా ముడి వేసి అమ్ముతుంటారు. ఆ ముడి విడిపోకుండా వుండడం కోసం మెటల్ క్లిప్స్ తగిలిస్తారు. అవే ఆ క్లిప్స్.''

స్టూడెంట్స్ ముగ్గురూ ఇపుడు పసిపిల్లల్లా అతని పెదవులు కదలికనే గమనిస్తున్నారు.

''క్రేన్, హతుడు రక్తసిక్తమైన చేత్తో ఏదో పట్టుకొని వుండాలని నువ్వు సజెస్టు చేశావు. రక్తపు మరకలు అంటుకున్న వస్తువేదీ ఆ గదిలో దొరకలేదు. అయితే అదే గదిలో ఒక మగాడి షర్టు నెవరో కాల్చేశారు. దాన్ని బట్టి ఏం తెలుస్తుంది? తల మీద దెబ్బ పడ్డాక హతుడు రక్తసిక్తమైన చేత్తో హంతకుడి కాలరు పట్టుకున్నాడు. దాంతో షర్టు మీదా, టై మీదా రక్తపు మరకలు పడ్డాయి. అందుకే అవి రెండూ కాల్చేయడం జరిగింది.

''స్పార్గో మరణించాడు. షర్టు మీద రక్తపు మరకలతో హంతకుడు మిగిలాడు. అప్పుడతను ఏం చేస్తాడు? ఎలాంటి హంతకుడు తన షర్టునీ, టైనీ హత్యాస్థలంలోనే కాల్చేస్తాడు? ఈ విషయం తెలుసుకోవాలంటే మనం ముందుగా స్పార్గోని చంపే అవకాశం ఎవరెవరికుందో ఆలోచించాలి.

''స్పార్గోని చంపే అవకాశం వున్న వ్యక్తుల్ని మనం మూడు గ్రూపులుగా విభజించవచ్చు. బయటి నుంచి వచ్చిన వాళ్ళు ఒక గ్రూపు. హోటల్లో బస చేసిన వాళ్ళు రెండో గ్రూపు. హోటల్లో పని చేసే వాళ్ళు మూడో గ్రూపు. వీటిలో ఏ గ్రూపుకు చెందిన హంతకుడైతే అక్కడే తన షర్టుని కాల్చేస్తాడు?''

''బయటి నుంచి వచ్చిన వ్యక్తి అయ్యుంటే హోటల్లోంచి బయటపడేంత వరకూ కోటు కాలరు పైకెత్తేసి షర్టు కాలరు కంటిన రక్తపు మరకలు దాచుకొని వుండేవాడు. ఆ తర్వాత ఉడాయించడం అతనికి సులభం. ఏ టాక్సీలోనో వెళ్ళిపోవచ్చు.

''హోటల్లో బస చేసిన వ్యక్తి అయితే హత్య చేసిన గదిలోనే తన షర్టు కాలుస్తాడా? కాల్చడు. తిన్నగా తన గదిలోకి తీసుకెళ్ళి అక్కడ కాలుస్తాడు.

''ఇక మిగిలింది హోటల్లో పనిచేసే సిబ్బంది. అదే హోటల్లో పనిచేసే వ్యక్తి బయటికి వెళ్ళలేడు. హోటల్లోపలే దాక్కోనూ లేడు. డ్యూటీ మీద వుంటాడు కాబట్టి పలుగురికీ అతను కనిపిస్తుండాలి. అలాంటి మనిషి ఏం చేస్తాడు?

''హత్య చేసిన వెంటనే అతనేమీ జరగనట్టు మళ్ళీ డ్యూటీలోకి వెళ్ళిపోవాలి. అప్పుడే అతనిమీద ఎవరికీ అనుమానం రాదు. అయితే రక్తపు మరకలతో డ్యూటీ ఎలా చేయగలడు? కాబట్టి అతను షర్టు మార్చుకోవాలి. అదే సమయంలో రక్తపు మరకలు అంటిన షర్టు వదిలించుకోవాలి. యథాతథంగా దాన్ని వదిలేస్తే ఎవరైనా చూసి అదెవరిదో గుర్తుపట్టే ప్రమాదం వుంది. కాబట్టి ఆ షర్టు కాల్చిపారేయడం ఒక్కటే మార్గం. ఆ పని ఆ హోటల్లో అతను మరెక్కడా చేయలేడు. హత్యాస్థలంలోనే చేయగలుగుతాడు. కాబట్టి హంతకుడు ఆ హోటల్లోనే పని చేస్తున్నాడు.

''స్పార్గో బ్యాగు మంచం మీదే తెరిచిపెట్టి వుంది. హంతకుడు మరో పొడి షర్టు కోసం గబగబా ఆ బ్యాగు వెతికాడు. బ్యాగులోపలి దుస్తులు అస్తవ్యస్తంగా వుండడం మీరూ చూశారు. బ్యాగులో అతనికి కావల్సిన షర్టు దొరికింది.

''ఇక మిగిలింది బౌ—టై. మంచం మీద స్పార్గో డ్రెస్సు నీట్‌గా పరిచి వుండడం మీరు గమనించారు. ఆ డ్రెస్సుతో పాటే ఒక బౌ—టైకూడా వుండాల్సింది. కానీ, లేదు. మంచం మీదే కాదు, బ్యాగులో కానీ, ఆ గదిలో మరెక్కడగానీ లేదు. నెక్ టైలున్నాయి గానీ బౌ—టై లేదు. కాబట్టి, హంతకుడే షర్టుతోపాటు బౌ—టై కూడా తీసుకొని వుండాలి.''

మిస్ ఇక్బార్సే నిట్టూర్చింది.

క్రేన్, బరోస్ లిద్దరూ మూర్ఛలో వున్నట్టు తలాడించారు.

ఎలెరీ ఇంకా చెప్పుకుంటూ వెళ్ళాడు—

''హంతకుడు హోటల్ సిబ్బందిలోనే ఒకడై వుండాలని అప్పుడర్థమైంది నాకు. హంతకుడు మగవాడు. అతను ధరించిన షర్టు స్పార్గోది. అతను కట్టుకున్న బౌ—టై స్పార్గోది. మీరంతా గమనించే వుంటారు, ఆ హోటల్ సిబ్బంది మొత్తం గ్రే కలర్ షర్టులూ, గ్రే కలర్ టైలూ ధరించారు— ఒక్క వ్యక్తి తప్ప.''

అతను ఒక్క క్షణం ఆగి మరో సిగరెట్టు వెలిగించుకున్నాడు. గుండెలనిండా పొగపీల్చి తిరిగి చెప్పనారంభించాడు.

''ఆ వ్యక్తిని సోదా చెయ్యమని నేను మా నాన్నగారితో— అదే, ఇన్స్‌పెక్టర్ క్వీన్‌తో చెప్పాను. స్పార్గో దుస్తులన్నింటి మీద జోహాన్స్ బర్గ్ టైలరు లేబిళ్ళుండడం మీరంతా చూశారు. ఆ వ్యక్తి ధరించిన షర్టు మీద, బౌ—టై వెనకాల సరిగ్గా అవే లేబిళ్ళున్నాయి'' ఆగాడు.

''అంటే, మేమింకా పరిశోధన ప్రారంభించక ముందే మీరు కేసు పూర్తి చేశారన్నమాట!'' ఉక్రోషంగా అన్నాడు బరోస్.

''కానీ— హంతకుడెవరు?'' విస్మయంగా అడిగాడు క్రేన్.

''ఎలెరీ గుప్పున పొగవదిలాడు.

''పట్టుబడిన మూడు నిమిషాల్లోనే అతను నేరం ఒప్పేసుకున్నాడు. చాలా ఏళ్ళ క్రితం స్పార్గో ఆ మనిషి భార్యని లేపుకుపోయాడు. తర్వాత నిర్దాక్షిణ్యంగా ఆమెని వదిలేశాడు. తను హోటల్లో దిగిన వెంటనే స్పార్గోని ఆ మనిషి గుర్తు పట్టాడు. స్పార్గో తనకు చేసిన ద్రోహానికి కక్ష తీర్చుకోవాలని ఆ క్షణంలోనే నిర్ణయించుకున్నాడు. ప్రస్తుతం ఆ మనిషి పోలీసు కస్టడీలో వున్నాడు. అతను మరెవరో కాదు— హోటల్ మేనేజర్ విలియమ్స్.''

ఆ గదిలో నిశ్శబ్దం వ్యాపించింది.

బరోస్ నిదానంగా తలాడించాడు.

''మీ నుంచి నేర్చుకోవల్సింది చాలా వుంది. అది నాకిప్పుడే అర్థమవుతోంది'' అన్నాడతను.

''ఈ క్రిమినాలజీ కోర్సు నిజంగా చాలా ఆసక్తికరంగా వుంది. అయాం గోయింగ్ టు లైకిట్'' గొణిగాడు క్రేన్.

ఎలెరీ మిస్ ఇక్బార్సే వంక చూశాడు.

ఆమె ఆలోచనలు ఎక్కడో వున్నాయి.

''మీరు ఒక్క విషయం మర్చిపోయారు సార్. నా పూర్తి పేరేమిటో అడగనే లేదు'' కళ్ళు అర్థనిమీలితాలవుతుండగా అందామె.

■■